పెద్దగంగవరంలో టెర్రసింగ్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ పెద్దగంగవరం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.3.50లక్షలతో చేపట్టబోఏ టెర్రసింగ్ పనులను సర్పంచ్ నడిగొట్ల రాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెట్లు ఇచ్చిన కొలతలు ప్రకారం పనులు చేసిన తరువాత మస్తారు రోల్‌లో హాజరు తప్పక వేయించు కోవాలన్నారు. అలాగే జాబ్ కార్డులో పేరు ఉన్న వారు మాత్రమే పనులు చేయాలని, జాబ్ కార్డు లేని వారు ఎవరైనా ఉంటే సంబంధిత అధికారులకు అప్లికేషన్ ఇస్తే జాబ్ కార్డు మంజూరు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడి రామన్న, వార్డు సభ్యులు పాంగి పుల్లయ్య, విఆర్పీ బాకూరి లింగరాజు, గోవిందు గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వ పథకాలు : కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-పెదబయలు : రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వ పథకాలు అందించి ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గలగండ పంచాయతీ సిరసపల్లి గ్రామం వద్ద సుసాగు చిరుధాన్య చెల్లమ్మల చిరుధాన్యాలు సేకరణ కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ప్రతి గిరిజన గ్రామంలో ఏర్పాటు చేయాలని చెప్పారు. గిరిజన రైతుల అభివృద్ధికి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు సహకారం అందిస్తాయని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సహకారంతో రైతులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. జిల్లాలో కొత్తగా మరో 35 రైతు ఉత్పత్తిదారు సంఘాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కలెక్టరేట్ లో స్వచ్ఛంద సంస్థలతో జిల్లా లాభాపేక్ష లేని ఫోరం ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఫోరం లో 64 స్వచ్ఛంద సంస్థలు నమోదు చేసుకున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ గిరిజన సంప్రదాయంలో ఘనంగా స్వాగతం పలికారు. గిరిజన ఉత్పత్తులపై ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను ఆయన తిలకించారు . అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ .బి.ఎస్ నంద్ మాట్లాడుతూ

జిల్లాలో చిరుధాన్యాల సాగు పెరగాలన్నారు. చిరుధాన్యాలను అధికంగా సాగు చేస్తే మానవాళికి ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. చిరుధాన్యాలలో పోషక విలువలు అధికంగా ఉంటాయని చెప్పారు. చిరుధాన్యాలు సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. సుసాగు చిరుధాన్య చెల్లెళ్ల సంఘం చైర్ పర్సన్ ఎం విజయ మాట్లాడుతూ 250 మంది రైతులతో సంఘం ప్రారంభించమని ప్రస్తుతం 1130 మంది సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో జీవవైవిధ్య జాతరను నిర్వహించి ప్రజలను చిరుధాన్యాల సాగుపై చైతన్యవంతం చేస్తున్నామని చెప్పారు.

అనంతరం కె వి కే ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఏ. రమేష్ కుమార్ రావు, ప్రకృతి వ్యవసాయం డీపీఎం భాస్కరరావు, కాఫీ బోర్డు అధికారి సుదీప్, ఎంపీడీవో పూర్ణయ్య, తాహసిల్దార్ రంగారావు, ఎంఈఓ పుష్ప జోసెఫ్, కెవికె శాస్త్రవేత్త రాజ్ కుమార్ ఎంపీపీ వరహాలమ్మ, సర్పంచ్ లోహిత థాస్, సంస్థ సీఈవో టి. శాంతి, పిఆర్ఓ చైతన్య మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాత బస్టాండ్ ఎన్‌జిఓ భవనం, ఐటిడిఏ డ్రైవర్స్ భవన సముదాయాలు గిరిజన నిరుద్యోగులకు కేటాయించాలి

- ఎన్‌జిఓ నిర్వాహకులు చొరవ తీసుకోవాలి
- గిరిజన నిరుద్యోగ యువత ఆవేదన

విశాలాంధ్ర-పాడేరు : గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేక అనేకమంది అల్లాడుతు ఉన్నత చదువులు చదివి కూడా ఉద్యోగ అవకాశాలు రాక బ్రతుకు తెరువు కోసం పొట్ట కూటి కోసం భార్య పిల్లలను వదలేసి ఇతరేతర ప్రాంతాలకు వెళ్లి కూలీలుగా మారుతున్నారు. ఈ ప్రాంతానికి వుండాల్సిన వారు ఎక్కడో ఉంటున్నారు. వేరే ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడ ఉంటూ గిరిజనులకు మోసం చేస్తూ వ్యాపార లాభాలు ఆర్జిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఈ ప్రాంత నిరుద్యోగులకు లోకాల్ల సహకరించక పోవడమే ఇందుకు కారణం...? కాని రోజు రోజుకు గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య వైర్యాం పెరుగుతుంది. ఇదివరకు పాడేరు పట్టణంలో రోడ్ విస్తరణ పనులు చేయాలనే ఉద్దేశంతో ల్యాండ్ మార్క్ చేశారు. వారి దుకాణా సముదాయాలు పోతుందనే భావనతో ఆపేందుకు కుట్ర చేసే క్రమంలో గిరిజనేతరులు అమరావతి ప్రయాణం అయ్యారు. దీంతో లోకాల్‌గా వర్తక సంఘం నేతలకు. గిరిజనులకు మధ్య పోరాటం మొదలై అడ్డుకొనే వర్తక సంఘం నేతల దుకాణాల్లో గిరిజనులు క్రయ విక్రయాలు జరగకూడదని జెఏసి తీర్మానం చేసి ఆమోదం తెలిపింది.... కాగా ఇదే గిరిజన ప్రాంతంలో పాడేరు జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో ఎన్ జి ఓ భవన సముదాయం, క్రింద బజారు బి ఎస్ ఎన్ ఎల్ కార్యాలయం దగ్గర ఐటిడిఏ డ్రైవర్స్ ఉద్యోగుల సంఘ భవన్లో ప్రస్తుతం కొన్ని దుకాణాలు ఏళ్ల తరబడి గిరిజనేతరులకు ఇచ్చారు. దాంతో అక్కడే తిష్టవేసి ఖాళీ చేయడానికి ముందుకు రాకుంటున్నారు. ఖాళీ చేసి ఇస్తే

కొంత మంది గిరిజన నిరుద్యోగ యువత కలిసి లోకల్‌గా ఉంటూ వ్యాపారం చేసుకోవాలని ముందుకు వస్తున్నారు వీళ్లకు సహకారం చేస్తే ఉపాధి పొందే అవకాశం ఉంది.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్‌జిఓ భవన నిర్వాహకులు స్పందిస్తూ ఎన్‌జిఓ భవనం, ఐటిడిఏ డ్రైవర్స్ ఉద్యోగుల భవనంలో ఉన్న వ్యాపార సముదాయ దుకాణాలు ఖాళీచేసి యువతకు ఇవ్వాలని నిరుద్యోగ యువత కోరుతూన్నారు. కాగా నిరుద్యోగులా ఆవేదన అర్థం చేసుకొని స్పందిస్తారో లేదో వేచిఉండాల్సి ఉంది.

అనారోగ్యంతో దుచ్చరపాలెం ఆశా కార్యకర్త మృతి

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని రింతాడ పంచాయతీ దుచ్చరపాలెం గ్రామానికి చెందిన సాగిన లక్ష్మి ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తూ మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున ఆమె తుది శ్వాస విడిచారు. దీంతో గ్రామంలో ఆశా కార్యకర్తగా విధులు నిర్వహించిన తీరుని స్మరిస్తూ గ్రామస్తులు దుఃఖ పరియంతమయ్యారు. జీ.కే వీధి మండల ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఆమె పార్థీవ దేహనికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బంధువులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మరో మగ శిశువు మృతి

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలంలోని బీరం పంచాయతి బిరం గ్రామంకు చెందిన కిల్లుడు సత్యనారాయణ, రామ లక్ష్మి దంపతుల 4 నెలల మగ శిశువును జి.మాడుగుల ఆరోగ్య కేంద్రానికి. బుధవారం ఉదయం 9గంటలకి తీసుకువెళ్లగా తల్లి పాలు పెట్టి నప్పుడు ఊపిరితిత్తుల లో వెళ్లిందని. జి. మాడుగుల వైద్య సిబ్బంది తెలిపారు పాడేరు జిల్లా ఆసుపత్రికి అంబులెన్సులో తరలించే లోపే శిశువు మృతి చేద్దాడు. దింతో తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు. మండల కేంద్రంలో. నిన్న జరిగిన సంఘటన మరవకముందే మరో శిశువు మృతి చెందడం పలువురను కలిసివేసింది. ప్రభుత్వం శిశువు మరణాలు అరికట్టాలని ఎన్ని కార్యచరణాలు చేపట్టిన శిశువు మరణాలు ఏజెన్సీలో కొనసాగు తున్నాయి. దీనికి కారణం వైద్య సిబ్బందా.... ఐసిడిఎస్ సిబ్బందా లేక ఇంకేమేనానా...

చిలకలగడ్డ సచివాలయంను ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

విధులకు డుమ్మా కొట్టిన ఉద్యోగులు

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో సచివాలయ ఉద్యోగులు పనితీరు మార్చుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ హెచ్చరించారు. బుధవారం నాడు చిలకలగడ్డ సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీ సమయంలో కార్యదర్శితోపాటు కొంతమంది సచివాలయ ఉద్యోగులు లేకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్ రాయాలని ప్రతి ఒక్కరు బయోమెట్రిక్ విధానం వాడాలని సూచించినప్పటికీ పెడచెవిన పెడుతున్నారని దీనివల్ల ఉన్నతాధికారులు ఇచ్చిన లక్ష్యాన్ని చేరలేకపోతున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం అన్ని విధాల వెనుక పడుతుందని అందుకనే సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో తెలిపారు. సచివాలయ ఉద్యోగులు బయోమెట్రిక్ ద్వారా హాజరు లేకపోతే ఈ నెల నుంచి జీతాలు రావని స్పష్టం చేశారు. ఉన్నతాధికారులు ఇచ్చిన టాస్క్ పూర్తిచేసి మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపెట్టే బాధ్యత సచివాలయ ఉద్యోగులు తీసుకోవాలని ఎంపీడీవో కోరారు.

మూగజీవాల మృత్యుహేళ 'కథనానికి స్పందన'

పశువులకు ట్యాగ్ తప్పనిసరి... ట్యాగ్ లేని పశువులను గోశాలలకు తరలిస్తాం

పశువుల యజమానులకు సూచించిన పశు సంవర్ధక శాఖ సంచాలకులు చంద్రశేఖర్

విశాలాంధ్ర-చింతపల్లి : విశాలాంధ్ర దినపత్రికలో సోమవారం ప్రచురితమైన మూగజీవాల మృత్యు హేళ కథనానికి స్పందన వచ్చింది. పశుసంవర్ధక శాఖ ఏడి చంద్రశేఖర్ స్పందించారు. ఆశాఖ ఉద్యోగులు, పశువుల యజమానులు, రైతులతో మంగళవారం స్థానిక పశు వైద్యశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల యజమానులు, రైతులు పశువులను విచ్చలవిడిగా విడిచి పెట్టకుండా కట్టి, పొలాలకు తోలుకొని వెళ్లి దగ్గరుండి మేపుకోవాలన్నారు. విచ్చలవిడిగా విడిచిపెట్టడం వలన ప్రధాన రహదారులపై ప్రమాదాలకు కారణం కావడమే గాక, అవి కూడా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురిస్తుందన్నారు. ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా పశువుల యజమానులు, రైతులు పశువుల సంరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పశు సంతతిని అభివృద్ధి చేసుకోవడం వలన పర్యావరణ పరిరక్షణకు కూడా అవి దోహదపడతాయని సూచించారు. పశువుల యజమానులు, రైతులు వారి యొక్క పశువులను పశు వైద్యశాలకు తీసుకువచ్చి ట్యాగ్ వేయించుకోవాలని సూచించారు. యజమాని పేరిట పశువులకు ఈ ట్యాగ్ వేయడం జరుగుతుందని, తద్వారా ఆ పశువు ఎవరిదనేది నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. దీనివలన అటు పశు యజమానికి, ఇటు అధికారులకు సమస్య ఉత్పన్నం కాదన్నారు. రహదారిపై విచ్చలవిడిగా పశువులు సంచరించడం వలన ప్రమాదాలు సంభవించడమే గాక వాహనదారులు గాయపడడం, మూగజీవాలు మృత్యువాత పడడం జరుగుతుందన్నారు. ఇటువంటి వాటిని నియంత్రించేందుకు పశువుల యజమానులు విధిగా తమ పశువులకు పశు వైద్యాధికారుల పర్యవేక్షణలో విధిగా పశువుల చెవులకు ట్యాగ్ వేయించుకోవాలని సూచించారు. ట్యాగ్ లేని పశువులను గోశాలలకు తరలించడం జరుగుతుందని ఈ విషయాన్ని పశువుల యజమానులు, రైతులు గమనించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

టిడిపి కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : రాష్ట్ర రాజధాని విజయవాడ లో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజలు ఇచిన వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కష్టాలు కోరికలు నెరవేర్చడం టిడిపి ప్రభుత్వం భాధ్యత అని ప్రజలు వివిధ సమస్యలపై వినతులు చేసి ఉన్నారానీ సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుందని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామని ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఉంటుందని ఏ సమస్య ఉన్న నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తో కలిసే అవకాశం ఉంటుందని టిడిపి అనేది ప్రజల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే రాధాకృష్ణ రాష్ట్ర పర్యావరణ కార్పొరేషన్ చైర్మన్ పాలం రెడ్డి దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ నియంత్రణకు యువత నడుంకట్టాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : డ్రగ్ నియంత్రణకు యువత నడుము కట్టాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కళ్యాణమండపంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి హాజరైనఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొని మాట్లాడారు మనం ఐదుగురు ధనవంతులతో తిరిగితే ఆరో ధనవంతుడిగా మారతాం నలుగురు పిచ్చోళ్ళతో తిరిగితే ఐదో పిచ్చోడుగా మారతాం, నలుగురు వ్యసనపరులతో పెరిగితే ఐదో వ్యసనపరుడుగా తయారవుతాం ఈ విషయాన్ని గమనించి మంచి వారితో మెలిగేలా శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే కోరారు.డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టేందుకు పోలీసులతో పాటు యువత ముందుకు రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఏ ఒక్కటి ఉచితంగా రాదని కష్టపడి మంచి మార్గంలో నడిస్తే మంచి జరుగుతుందని ఆయన అన్నారు. డ్రగ్ నియంత్రణకు నేను సైతం అంటూ విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి మాధవరెడ్డి అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఏఎస్పి అంకిత సురాణా, డీఈవో తిరుపతి నాయుడు క్షయ లెప్రర్సి ఎయిడ్స్ నియంత్రణ అధికారి నియంత్రణ అధికారి డాక్టర్ వినోద్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులతో ముచ్చటించిన రాష్ట్ర పౌర సరఫరాలశాఖ ఎండీ జిలానీ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని గుచ్చిమి రైతుసేవా కేంద్రంను సందర్శించిన రాష్ట్ర పౌరసరఫరాల ఎండి మంజీర్ జిలానీ ధాన్యంకొనుగోలుపై సర్వత్రా ఆరా తీశారు. ఇదేసమయంలో అటువైపు వెళుతున్న తాన్నసీతారాంపురం గ్రామానికి చెందినరైతు మర్రాపు శ్రీరాములను ధాన్యము కొనుగోలుపై అడగడంతోపాటు డబ్బులు 24గంటలలోపు వచ్చాయా అని ప్రశ్నించారు. దీనికి రైతు తన సెల్ ఫోన్ ను చూపించి తనకు ధాన్యం తరలించిన వెంటనే డబ్బులు బ్యాంకుఖాతాలో జమ అయినట్లు తెలియజేస్తూ వచ్చినమెసేజ్ చూపించారు. ఈఏడాది ఎన్‌డిఏ ఉమ్మడి ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేవని, ఇటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు గాని అటు మిల్లర్లు గాని అదనంగా ధాన్యం తీసుకోవడం లేదని తెలిపారు. ప్రస్తుతం దాన్యం డబ్బులు 24 గంటలలోపు పడుతుండడంతో అందరూ రైతులు ఆనందంతో ఉన్నారన్నారు. రైతు పలు విషయాలు తెలియచేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా దారిలో వెళ్తుండగా పొలానికి కూడా వెళ్లి ధాన్యము నూరుస్తున్న రైతులతో మాట్లాడారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి దాన్యపుగింజవరకు సక్రమంగా కొనుగోలుతోపాటు సకాలంలో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోటదుర్గమ్మ హుండీల లెక్కింపు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ ఇలవేల్పు శ్రీ కోట దుర్గమ్మ తల్లి వారి హుండీల లెక్కింపు బుధవారం నిర్వహించారు. 47 రోజులకు గాను ఐదు లక్షల 17వేల 506 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సూర్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ (బుజ్జిబాబు), ఇన్స్పెక్టర్ రామారావు పర్యవేక్షణలో, వీఆర్వో పాలవలస రమేష్, రికార్డ్ అసిస్టెంట్ వేమకోటి శ్రీనివాస్ శర్మ,జూనియర్ అసిస్టెంట్ కే లత,తో పాటు సిబ్బంది పట్టణ ప్రముఖులు%ంజన్రఎ% బ్యాంకు అధికారులు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-వీరఘట్టం : వీరఘట్టం మండల కంప్యూటర్ సెంటర్ నందు క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి ఇంటికి 100 రోజులు పని కల్పించడం వల్లె వందుగ పనులను పూర్తి చేయడం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణాలను వేగవంతం చేయడం, మినీ గోకులం నిర్మాణాలను, ప్రతి పంచాయతీ కార్యాలయం నందు ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టడం గురించి సమీక్షించడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటరమణ, ఏపీవో జి.సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు మరమ్మతు పనులు

10 రోజులు తాగునీరు సప్లైకి అంతరాయం



విశాలాంధ్ర-సీతంపేట : గ్రామ పంచాయితీ పరిధిలోగల ఎస్టీ న్యూకాలనీ ఉన్న వాటర్ ట్యాంక్ మరమ్మత్తు పనులు చేయుచున్నందున 10 రోజులపాటు ఆ వాటర్ ట్యాంక్ ద్వారా నీరు సరఫరాకు అంతరాయం కలుగును అని సీతంపేట గ్రామ ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకొని సహకరించాలని పంచాయతీ గ్రామ కార్యదర్శి రామకృష్ణ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. గ్రామ ప్రజలకి మంచినీరు యిబ్బంది లేకుండా వంశధార డైరక్ట్ పంపింగ్ స్కీము ద్వారా వాటర్ ఇవ్వటం జరుగుతుందని, సీతంపేట గ్రామ ప్రజలందరూ సహకరించాలని గ్రామ పంచాయితీ సర్పంచ్ కళావతి మరియు పంచాయితీ సెక్రెటరీ సీతంపేట వారు ప్రకటన ద్వారా తెలియజేశారు.

దాతల సహకారంతో వృద్ధులు, అనాథలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కురుపాం : యస్ సొసైటీ ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో మారుమూల గ్రామాల్లోని వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు దుప్పట్లు బుధవారం ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి చేతులమీదుగా పంపిణీ చేశారు. మండలంలోని ఏగులవాడ పంచాయితీ మరిపల్లి మరియు బీయల వలస పంచాయితీ మర్రిగూడ గ్రామాల్లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు,ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో కొండల్లోనివసిస్తున్న వృద్ధులకు చలి తీవ్రత ఎక్కువగా ఉండటాన్ని గుర్తించి దుప్పట్లు అందించే ప్రయత్నం చేస్తున్న యస్ సొసైటీ సేవలు అభినందనీయం అని అన్నారు. యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ వైజాగ్ కు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ప్రసాద్ లాల్, మరి కొంతమంది దాతలు సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభించా మని ఎవరైనా దాతలు ముందుకొచ్చి దుప్పట్లు అందిస్తే వారి పేరున గిరిజన ప్రాంతాల్లో పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ, గ్రామ పెద్దలు పువ్వల కైలాస్,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల పరిధిలోని పెదమేరంగి, చినమేరంగి గ్రామ సచివాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంబంగి రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదమేరంగిలో 919 ఇండ్లకు సర్వే చేయాల్సి ఉండగా 879 ఇల్లుకు సర్వే చేసినట్లు ఆయన గుర్తించారు కాగా చిన మేరంగి సచివాలయ పరిధిలో ఎన్పిసిఐ డేటాను 311 మందికి గాను 143మందిని సర్వే చేసినట్లు చూపించగా ఆయన ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన కార్యదర్శులకు స్వర్ణ గ్రామ పంచాయితీలు యొక్క డేటాను తొందరగా అప్లోడ్ చేయాలని ఇంటింటా చేస్తున్న సర్వేలను వేగవంతం చేయాలని మరియు ఎన్పిసిఐ చేసిన సర్వేలో తప్పిపోయినటువంటి ఇంటింట సర్వేను త్వరితగతిన ఈరోజే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఎంసిహెచ్ సత్య ప్రసాద్ గ్రామ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ రంగంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : "ఇండియన్ ఎయిర్ ఫోర్స్" (సికింద్రాబాద్) ఆధ్వర్యంలో యువతకు "అగ్నిపత్" లో ఉద్యోగాలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసై 16 సంవత్సరాల నుండి 21 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన యువతీ యువకులు ఈ సదస్సుకు హాజరు కావచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 6వ తేదీన సీతంపేట ఐటిడిఎ ఆడిటోరియంలో, 7వ తేదీన పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో, 8వ తేదీన సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు యువతకు అవగాహన సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సును పార్వతీపురం మన్యం జిల్లాలో గల అన్ని ఐటిఐ, పాలిటెక్నికల్, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రక్షణ రంగంలో అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వాటిలో పని చేయడం గొప్ప సంతృప్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు. యువత సంబంధిత అవగాహన సదస్సులకు హాజరై తమతో పాటు తోటి విద్యార్థులకు తెలియజేసి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు.

జియ్యమ్మవలస ఎస్ఐ ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో రక్తదానం

25వ సారి రక్తదానం చేసిన కొత్తకోట శ్రీనివాసరావు



విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం వనకాబడి గిరిజన గ్రామానికి చెందిన జీలకర్ర నిమ్మల రక్తహీనతతో బాధపడుతుండగా పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయం జియ్యమ్మవలస ఎస్ఐ ప్రశాంత్ కుమార్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణకు తెలియజేయగా ఆయన పార్వతీపురం కళింగ వైశ్య సంఘం సభ్యులు ముత్తావారి వీధిలో బీరువాలు తయారీ యజమాని కొత్తకోట శ్రీనివాసరావుకు తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో గల బ్లడ్ బ్యాంకులో 25వ సారి రక్తదానం చేసి గిరిజన మహిళ ప్రాణాలు కాపాడారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎస్పీ ఆఫీస్ (క్లూస్ టీం)లో ఉద్యోగం చేస్తున్న పాడి సంజీవరావు (పిసి 695) కూడా సహాయ సహకారాలు అందజేశారు. రోగి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

మత్తుతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు : డిఐజి గోపీనాథ్‌జెట్టి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్ : యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను పాడు చేసుకోవద్దని డిఐజి గోపీనాథ్ జెట్టి అన్నారు.స్థానిక కళ్యాణ మండపంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాలేజీ యువత మాదక ద్రవ్యాలకు లోనై జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఈవిధంగా మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవడం వల్ల ఎన్నో కుటుంబాలు నాశనమైపోతున్నాయన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసులతోపాటు యువత కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాధవరెడ్డి ఏఎస్పి డాక్టర్ దిలీప్‌కుమార్, డివిజనల్ ఎస్పి అంకిత సురాన స్థానిక శాసనసభ్యులు విజయ్‌చంద్ర, జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

కూలిన మినీ కాజ్ వే...

తప్పిన పెను ప్రమాదం

కర్రి వలస గ్రామస్తులకు నిలిచిన రాకపోకలు



విశాలాంధ్ర - పాచిపెంట : అండ్ బి రహదారి జంక్షన్ నుండి కర్రివలస గ్రామంలోకి వెళ్లే మధ్యలో కారీ గెడ్డ కాన గుండా క్వారీ లారీ క్వారీ పొడర్ను తీసుకొని వెళుతుండగా అకస్మాత్తుగా కానా కృంగిపోవడంతో లారీ వెనక భాగము కారిగడ్డ కానాలో వెనక బ్యాక్ వీలు ఇరుక్కు పోవడం పెను ప్రమాదం తప్పింది. కారిగడ్డలో లారీ ఇరుక్కు పోవడంతో కర్రీ వలస గ్రామస్తులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కర్రివలస జంక్షన్ నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి పూర్తిగా శిథిలావస్థకు గురు కావడంతో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో రోడ్ నిర్మాణంకి సర్పంచు ప్రతినిధి ఉమామహేశ్వర రావు మంగళవారం నుండి పనులు చేపడుతున్న సందర్భంగా క్వారీ బుగ్గిన సిమెంట్ రోడ్డు నిర్మాణం వేసే ముందు క్వారీ బుగ్గిను రహదారిపై వేసేందుకై లారీతో తీసుకొస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కూలిపోయిన ఖానాను కారిగేడ్డపై నూతన కాన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి కర్రివలస గ్రామస్తులకు రాకపోకలకు అంతరాయం కలవకుండా చర్యలు చేపడతారని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కానా నాలుగు దశాబ్దాల కాలం క్రితం కారిగడ్డపై నిర్మాణం చేపట్టారు. ప్రస్తుత పాలకులు స్పందించి కర్రీ వలస కారి గేడ్డపై కాన నిర్మించాలని కోరుతున్నారు.

పెదభోగిలిలో జియో టాగింగ్ స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని పెదబోగిల గ్రామపంచాయతీలో జరుగుతున్న హౌస్ ఓల్డ్ జియో టాగింగ్ సర్వేను మండల ప్రత్యేక అధికారి కరుణాకర్, ఎంపిడిఓ పాండ్రంకి త్రివిక్రమరావులు బుదవారం పరిశీలించారు. పంచాయతీలో లక్ష్యాలకు తగ్గ సర్వే జరగడం లేదని, త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని సచివాలయం సిబ్బంది కోరారు. పలు గ్రామాల్లో సర్వేలు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. దీంతోపాటు గ్రామాల్లో నిర్మిస్తున్న గోసాలల నిర్మాణాలను పరిశీలించి వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండలంలో రాష్ట్ర పౌరసరఫరాల ఎండీ మంజీర్ జిలానీ సుడిగాలి పర్యటన

- అంటిపేట, గుచ్చిమి రైతు సేవా కేంద్రాల సందర్శన
- తామరకండిలో ధాన్యం మిల్లు తనిఖీ
- ధాన్యం కొనుగోలుపైన డబ్బులు చెల్లింపులపై ఎండి సంతృప్తి
- ఎండికు ఘన స్వాగతం పలికిన జేసీ, సబ్ కలెక్టర్, జిల్లా మండల అధికారులు, రైస్ మిల్లర్లు
- ఎండీని ఘనంగా సత్కరించిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతానగరం మండలంలో రాష్ట్ర పౌరసరఫరాల మేనేజింగ్ డైరెక్టర్ మంజీర్ జిలాని బుధవారంనాడు సుడిగాలి పర్యటన చేపట్టారు. ముందుగా అంటిపేట రైతు సేవాకాంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలుపైన, తేమశాతం నమోదు, రైతులకు డబ్బులు చెల్లింపులు, ఇటీవల కురిసిన చిరుజల్లులకు,మబ్బులకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలపైన ధాన్యంసేకరణపై ప్రశ్నలు వేశారు. క్షేత్రస్థాయిలో రైతులగూర్చి కూడా పలు ప్రశ్నలు వేశారు. రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందా లేదా అని ప్రశ్నించారు. అదనంగా దాన్యము తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు. రైతు సేవ కేంద్రాల సేవలపై కూడా ఆరా ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందా లేదన్న అంశాన్ని కూడా తెలుసుకున్నారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కొనుగోలు అనంతరం రైతులకు డబ్బులు చెల్లింపులు పైన, తేమశాతం పైన, రైతు సేవా కేంద్రాల ఆధ్వర్యంలో జరుగుతున్న విధానాలపై ఆయన సంతృప్తి చెందారు. 24 గంటల్లోగా డబ్బులు తమ ఖాతాలో జమ అవుతున్న విషయాన్ని రైతులు తమ సెల్ఫోన్లో మెసేజ్ ద్వారా చూపించారు. పక్కజిల్లాలో ఉండే ఫిర్యాదులపై గుచ్చిగుచ్చి ప్రశ్నించినప్పటికీ ఈజిల్లాలో లేకపోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లాలోని జిల్లాలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్లు, ఇతర అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక వివరించారు. ఈఎడాది ధాన్యంలో రైతు నేరుగా మిల్లును కూడా ఎంచుకునే పద్ధతిని ఏర్పాటు చేయడం వల్ల కూడా మంచి ఫలితాలు ఇస్తుందని రైతులు తెలిపారు. మిల్లర్లు కూడా పూర్తి సహకారం అందిస్తామని, 100 కోట్ల రూపాయలు బ్యాంకు గ్యారంటీ కడతామని తెలియజేశారు. జిల్లా అధికారుల సహకారంతోపాటు రైతులు మంచి ధాన్యాన్ని ఈఏడాది మిల్లులకు తీసుకొని వస్తున్నారని తెలిపారు. జిల్లాలో 24 గంటల్లోపు ఇంతవరకు ధాన్యం తరలించారు రైతులకు డబ్బులు పడుతున్నాయని రైతులతో పాటు అధికారులు కూడా ఆయనకు తెలియజేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు డబ్బులు చెల్లింపులు రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం సేకరణ తదితర అంశాల పట్ల ఎండి సంతృప్తి వ్యక్తం చేశారు. చివరివరకు ఇదేపందాను కొనసాగించాలన్నారు. రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాకు మొదటిసారిగా విచ్చేసిన ఎండిమంజీర్ జిలానీకు జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికా, సబ్ కలెక్టర్ శ్రీ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా పౌర సరఫరాల అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారులు, మండల అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ తో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా పౌరసరఫరాల అధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి వై.విమల, తహశీల్దార్ అల్లువాడ ఉమామహేశ్వర

రావు, మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్, సిఎస్డిటీ రమేష్ ,తదితరఅధికారులు, గ్రామ సచివాలయాల వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవిన్యూ అధికారులు,రైతులు పాల్గొన్నారు.తామరఖండిలోని శ్రీవెంకట సూర్య మోడరన్ రైస్ మిల్లును సందర్శించిన సమయంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఘనస్వాగతం పలికి ఆయనకు సన్మానించారు. తమ సమస్యలను పరిష్కరించాలని, 1:4 బ్యాంకు గ్యారంటీ సదుపాయాన్నీ కల్పించాలని, గతంలో రావలసిన బకాయిలు చెల్లింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తి సహకారం అందజేస్తామని, 100 కోట్ల బ్యాంకు గ్యారెంటీ కూడా కడతామని మిల్లర్లు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్ జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు తమతో సమావేశాన్ని నిర్వహిస్తూ ధాన్యం సేకరణపై బ్యాంకు గ్యారంటీలపై అప్రమత్తం చేస్తూ తమను చైతన్యం చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు బి .రవి కుమార్ మాస్టర్, ట్రెజరర్ గెంబలి రవికుమార్, వైస్ ప్రెసిడెంటులు ఎం.ధనుంజయనాయుడు, అక్కేనమధు కన్వీనర్ పొట్నూరు గౌరీ శంకర్రావు కె వెంకటరాజు, వారణాసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో పౌరసరఫరాల మేనేజింగ్ డైరెక్టర్ జిలాని పర్యటన ప్రశాంతంగా ముగియడంతో జిల్లాఅధికారులు, మండలఅధికారులు మిల్లర్లు ఊపిరి పీల్చుకున్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం కండి

పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ ఎంఎల్ఏ జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : జిల్లాలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు అతి త్వరలో జరగనున్న నేపథ్యంలో పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో బుదవారం తన క్యాంప్ కార్యాలయంలో సీతానగరం, పార్వతీపురం మండలాల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి వనరుల కింద ఉన్న సంఘాలకు మరో వారంలో వివిధ దశల్లో ఎన్నికలు జరిగేందుకు త్వరలో ఎన్నికల కొత్త షెడ్యూల్ ను ప్రభుత్వం ప్రకటించడం జరుగుతుందన్నారు కావున మన నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆయా సాగునీటి వనరులు క్రింద ఉన్న సంఘాలకు పోటీ చేసేందుకు పార్టీ తరపున సన్నద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. పెద్ద తరహా నీటిపారుదల (తోటపల్లి జలాశయం) పరిధిలో నీటి వినియోగదారుల సంఘాలు-22, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు-4, ప్రాజెక్టు కమిటీ-1 ఉన్నాయని,మధ్య తరహా నీటిపారుదల కింద నీటి వినియోగదారుల సంఘాలు%-%5, ప్రాజెక్టు కమిటీలు-4, చిన్న నీటి వనరుల్లో నీటి వినియోగదారుల సంఘాలు-166 ఉన్నాయన్నారు. మొత్తం 213 నీటి వినియోగదారుల సంఘాలను 1,560 ప్రాదేశిక ప్రాంతాలుగా విభజించి ఎన్నికలు నిర్వహించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఎంపీపీ ప్రతినిదులు బలగ శ్రీరాములు నాయుడు, మజ్జి శేఖర్, జడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాథరావు, బి రవికుమార్, ఎక్స్ సీడిసి చైర్మన్ ఎన్ రామకృష్ణ, ఎక్స్ జడ్పీటీసీ అంబటి కృష్ణం నాయుడు, నాయకులు ఆర్వీ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన విస్తరణ సలహా మండలి సభ్యునిగా వండలం బాలయ్య

ఆర్ఈఏసీ సభ్యునిగా బాలయ్య ఎంపిక హర్షనీయం
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సంచాలకులు అప్పలస్వామి

విశాలాంధ్ర-చింతపల్లి : 54వ రాష్ట్రస్థాయి పరిశోధనా, విస్తరణ సలహా మండలి సభ్యునిగా జీకే వీధ మండలానికి చెందిన అభ్యుదయ రైతు వండలం బాలయ్య ఎంపిక అయ్యారని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సంచాలకులు డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. పరిశోధన స్థానంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ 2025 జనవరి 8,9 తేదీలలో గుంటూరు ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించే 54వ రాష్ట్రస్థాయి పరిశోధనా మరియు విస్తరణ సలహా మండలి కార్యక్రమానికి ఉన్నత పర్వత శ్రేణి గిరిజన మండలం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆరు వ్యవసాయ జోన్ల ఆరుగురు అభ్యుదయ రైతులను ఎంపిక చేయగా చింతపల్లి జోన్ నుండి జీకే వీధి మండలం పి.కొత్తూరు గ్రామంకు చెందిన అభ్యుదయ రైతు వండలం బాలయ్య ఎంపిక అయ్యారని, ఆయనను ఎంపిక చేయడము సంతోషకరమన్నారు. ఈ సభ్యులు రెండేళ్ల పాటు ఆర్ఈఏసీ సభ్యులుగా ఉంటారన్నారు. కాల పరిమితిలో ఈసభ్యులు ఆయా ప్రాంతాలలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి విశ్వవిద్యాలయం ద్వారా చేపట్టవలసిన పరిశోధన మరియు విస్తరణ అంశాల రూపకల్పనలో సలహాలు, సూచనలు అందించి రైతుల వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన తెలిపారు.

గిడ్డి ఈశ్వరమ్మా... గిరిజనేతరులందరూ గిరిజన ద్రోహులు కాదు

ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్‌చైర్మన్ మెట్టడం రాజబాబు

విశాలాంధ్ర-కొయ్యూరు:మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరమ్మ... గిరిజనేతరులందరూ గిరిజన ద్రోహులు కాదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్‌చైర్మన్ మొట్టడం రాజబాబు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మెట్టడం రాజబాబు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన పాడేరు మెయిన్‌రోడ్డు విస్తరణ విషయంలో అడ్డుపడుతున్న పాడేరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదివాసీ సమాజం నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటూ ఏమి మాట్లాడాలో అర్థం కాక గిరిజనేతర అధికారులను పంపించేద్దామనడం చర్చంచనీయంగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఆర్డర్ జారీ చేస్తేనే వారు ఇక్కడకు వచ్చి ఉద్యోగం చేస్తున్నారు. అంతేకానీ వారు షెడ్యూల్ ఏరియాలో పనిచేయాలని అడిగి ఉద్యోగంలో జాయిన్ కాలేదు. మీరన్నట్లు వారిని ప్రభుత్వం పంపిస్తే హాయిగా వెళ్ళిపోతారు. వ్యాపారం కోసం ఏజెన్సీలోకి వచ్చిన గిరిజనేతరులలో కొంతమంది ఆదివాసీ సామాజిక, ఆర్థిక, రాజకీయాలల్లోకి ప్రవేశించి వారికి అనుకూలంగా మార్చుకున్నారు. మీలాంటి ఆదివాసీ నాయకుల అండదండలతో వారు చెలరేగి పోతున్నారని, వ్యాపార నిమిత్తం వచ్చిన వారు వ్యాపారంతో పాటు ఈ ప్రాంతంలోని సంస్కృతి, సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలలో తలదూర్చుతున్నారు. మీలాంటి వారికి రాజకీయ పాఠాలు కూడా చెప్తున్నారు. అలాంటి వారితో మీలాంటి కొంతమందికి లాభం జరగవచ్చు కానీ ఆదివాసీ సమాజానికి తీవ్ర నష్టం జరుగుతోంది. ఆదివాసీ జెఏసిగా మేమందరం గిరిజనేతరులందరికి వ్యతిరేకం కాదని, గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులను గౌరవించే గిరిజనేతరులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని స్పష్టం చేశారు. ఆదివాసీల కోసం త్యాగాలు చేసిన అల్లూరి సీతారామరాజు, బిడి శర్మ, ఎస్ఆర్ శంకరన్, ఈఎఎస్ శర్మ లాంటి వారితోపాటు ఆదివాసీల కోసం ప్రాణత్యాగం చేసిన వెంపటాపు సత్యం, మరెందరో కామ్రేడ్లు ఉన్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఎటువంటి మౌళిక సదుపాయాల లేకపోయినా విద్యనందించిన గిరిజనేతర ఉపాధ్యాయులు, ఆదివాసీల కోసం పనిచేసే లాయర్లు, మీడియా ప్రతినిధులు, ఎంతోమంది స్వచ్ఛంద సేవకులు, అధికారులు, అనాధికారులు, నిజాయితీగా వ్యాపార చేసుకునే వ్యాపారులు ఉన్నారు.ఆదివాసీ హక్కులను, చట్టాలను విస్మరించే గిరిజనులైనా, గిరిజనేతరులైనా ఆదివాసీ జెఏసి ఒకేలా చూస్తుందని, రెక్కాడితేగానీ, డొక్కాడని నిరుపేద గిరిజనేతరులు కూడా ఏజెన్సీలో ఉన్నారని, ఎవరైతే ఆదివాసీలను దోషుకుంటున్నారో వారినే శత్రువులుగా చూస్తాం తప్పా గిరిజనేతరులందరికి మేం వ్యతిరేకం కాదని, ఆదివాసేతర అధికారులు ఆదివాసీ హక్కులు, చట్టాల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తే బరాబర్ వారిని కూడా వదలమని,గిరిజనేతరులందరూ మీరు అనుకున్నట్లు లేరని, వారు ఏపని కోసం వచ్చారో ఆ పని చూసుకోవాలి తప్పా మిగతా విషయాలలో తలదూర్చకూడదని చెప్తున్నామన్నారు. మీరేదో కేసులు పెడతామంటూన్నారు. జైలు కెళ్ళిన జగన్మోహన్‌రెడ్డి సిఎం అయ్యారు, జైలుకెళ్ళిన చంద్రబాబునాయుడు కూడా సిఎం అయ్యారని, ఆఖరికి మీ మీద కూడా కేసులున్నాయని, మీ ఉడత ఊపులకు భయపడేది లేదని ఆయన వ్యంగ్యంగా మాట్లాడారు.

నేడు విభిన్న ప్రతిభావంతుల క్రీడలు

విశాలాంధ్ర-పార్వతీపురం : అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతులు దినోత్సవ వేడుకలు సందర్భంగా నేడు విభిన్న ప్రతిభావంతులకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు కె కవిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిశంబరు 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భముగా జిల్లాలోగల విభిన్న ప్రతిభావంతులకు కేటగిరీల వారిగా (స్త్రీ మరియు పురుషులకు) ఆటల పోటీలను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పార్వతీపురం జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆటల పోటీలలో జిల్లాలో గల విభిన్న ప్రతిభావంతులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.నేటిమధ్యాహ్నం 3 గంటల నుండి అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఐ.టి.డి.ఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతోందని ఆమె చెప్పారు. జిల్లాస్థాయి ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

కాఫీ తోటలను కలెక్టర్ సందర్శన

విశాలాంధ్ర-పెదబయలు : మండలంలోని సిరసపల్లి గ్రామం సమీపంలో ఉన్న కాఫీ తోటలను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ బుధవారం సందర్శించారు. కాఫీ రైతు కుంతూరు బొజ్జన్న తో మాట్లాడి ఎన్ని ఎకరాల్లో కాఫీ తాగు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా పండిన కాఫీ పళ్ళను మాత్రమే సేకరించాలని రైతులకు సూచించారు. రైతులు మిరియాల సేకరణకు నిచ్చెనలు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. కోర్ర మత్స్య రాజు కుమార్తె భానుప్రియ సికిల్ సెల్ ఎనీమియా తో బాధపడుతుందని పెన్షన్ మంజూరు చేయాలని కోరగా సంబంధిత అధికారులను ఆదేశించారు. బేబీ పల్పర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా ఉద్యానవన అధికారి ఏ రమేష్ కుమార్ రావు, తాహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో పూర్ణయ్య, ఎంఈవో పుష్ప జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సూచనలను నిర్దేశించిన సమయాలలో పూర్తి చేయండి

పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఎంపీడీవో శ్రీనివాసరావు సూచన

విశాలాంధ్ర-చింతపల్లి : వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఇచ్చిన సూచనలను ప్రతి ఒక్క ఉద్యోగి తూచా తప్పకుండా పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. కలెక్టర్ సూచనల మేరకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బందితో సమన్వయం చేసుకుని కలెక్టర్ సూచించిన ముఖ్యమైన టాస్కులను నిర్ణీత సమయాలలో పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా హౌస్ వర్డ్ జియో కోఆర్డినేట్ క్యాప్చరింగ్ సర్వేను ఐదవ తేదీ లోపు, ఎన్‌పిసిఐ యాక్టివేషన్ ప్రాసెస్ 8వ తేదీ లోపు, ఈలింక్ చేసుకొనని యెడల ప్రభుత్వం ద్వారా వచ్చే ఎటువంటి సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాకు జమ కాబడదు. కావున ఈ విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియపరచాలని, హౌస్ హెూల్డ్‌లో మిస్సింగ్ ఎంప్లోయీ & సిటిజన్ పీఎస్/డీఏ/డబ్ల్యూఈఎస్‌కు చెందిన లాగిన్లలో ఉన్న మిస్సింగ్ సిటిజన్స్ స్టేటస్‌ను తక్షణమే ప్రాసెస్ చేసీ 10వ తేదీలోపు పూర్తి చేయాలని, అదేవిధంగా స్కూల్ టాయిలెట్ ఇన్స్పెక్షన్‌లను ప్రతి వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లు తమ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలను ప్రతి వారం సందర్శించి, స్కూల్ టాయిలెట్స్ పరిస్థితిని పరిశీలించి శత శాతం ఇన్‌స్పెక్షన్ పూర్తి చేయాలని ఆదేశించారు.

సోషల్ మీడియా వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-చింతపల్లి:సోషల్ మీడియాను విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వినియోగించు కోవాలని స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయ భారతి ఆధ్వర్యంలో సోషల్ మీడియా వినియోగం, సైబర్ నేరాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాను విజ్ఞానాన్ని పెంపొదించు కోవడానికి వినియోగించుకోవాలని, సమాజంలో సైబర్ క్రైమ్ ఏ విధంగా జరుగుతుందో తెలియజేస్తూ వాటికి సంబంధించిన చట్టాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ సెక్యూరిటీ గురించి మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలకు సంబంధించి ఎటువంటి లింక్స్ సోషల్ మీడియాలో వచ్చినా, వాటి జోలికి వెళ్లకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్స్ హ్యాకింగ్ కూడా ఎలా గురవుతున్నాయో ఓటిపి ద్వారా వాటి జాగ్రత్తలు గురించి వివరించారు. ఈసందర్భంగా ఎస్సై వెంకటేశ్వరరావును కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి అధ్యాపకులతో కలిసి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఎన్ఎస్ఎస్ పిఓలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలవీధి పంచాయతీలో ప్రభుత్వ భూమి అని వేసిన హెచ్చరిక బోర్డులు ఏమైనట్లు..?

పంచాయతీ, రెవిన్యూ అధికార్లు కుమ్మక్కై తొలగించడం వాస్తవం కాదా...?
తవ్వేకొద్దీ బండారాలు మరెన్నో..!

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న చింతలవీధి పంచాయతీలో జరిగిన భూ దందాలను తవ్వేకొద్దీ బండారాలు మరెన్నో బయట పడుతూనే ఉన్నాయి. గతంలో పంచాయతీ, రెవిన్యూ అధికార్లు సంయుక్తంగా దగ్గరుండి పంచాయతీ బౌండ్రి రికార్డ్స్ తీసుకొని సర్వేలు చేసి పక్కగ ఇది గ్రామ కంఠం, ప్రభుత్వ భూమన్ని ఒకటికి రెండుసార్లు సరిచూస్తు సర్వే నెంబర్లుతో ఫ్లెక్సీలు వేసి మరి ఆక్రమణ నిర్మాణాలు చేస్తున్న స్థలాలకు ఈస్థలం ప్రభుత్వ స్థలమని ఎవరైనా అన్యాక్రాంతం చేయడం గాని ఆక్రమించడం గాని చేస్తే శిక్ష హర్హులని ప్రకటిస్తూ ఆగమే గలగా బోర్డులు పెట్టించారు. దీంతో గత కొంతకాలం భూ అక్రమ దారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు కానీ. గతంలో ఇక్కడ పనిచేసిన విఆర్వో, మండల రెవిన్యూ అధికార్లు భూ అక్రమ దారులతో కుమ్మక్కై రాత్రికి రాత్రే పెట్టినా హెచ్చరిక బోర్డులు తొలగిస్తూ ప్రభుత్వ సెలవు దినల్లో నిర్మాణాలు వేగవంతం చేసి నిర్మాణాలు శర వేగంగా జరిగిపోయింది. కాగా ఇక్కడ ఇద్దరు అధికార్లేఅది ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతుంది . నిర్మించిన వాటిలో వీళ్లకు కూడా చెరో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం గమనార్హం.వాస్తవానికి ఒకసారి ఏదైనా స్థలానికి రెవిన్యూ అధికార్లు హెచ్చరిక బార్డులు పెట్టినా తరువాత దాన్ని తొలగించే అధికారం ఎవ్వరికీ లేదు..తొలగించాలంటే మండల రెవిన్యూ అధికారికి మాత్రమే తొలగించే అధికారం ఉంటుంది.అటువంటిది చింతలవీధి పంచాయతీ పరిధిలో పక్కగా సర్వే చేసి నిర్మాణాలు ఆపాలని హెచ్చరిక బోర్డులు పెట్టీ చివరకు తొలగించడం వెనక ఎవరి హస్తం ఉన్నట్లు..? అధికార్లు అమ్ముడు పోయారు అనడానికి ఇది చాలదా...? కాగా ఇద్దరు అధికారులే ఇంతటి ఘాతుకానికి పాల్పడ్డారు అని పంచాయతీ ప్రజలు పబ్లిక్ గా ఆరోపణలు చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. చింతల వీధి పంచాయతీ పరిధిలో జరిగిన భూ దందాలాపై తవ్వేకొద్దీ అనేక బండారాలు బయట పడుతూనే ఉన్నాయి. జిల్లాలో ఎక్కడ లేనంత భూ దందాలు చింతలవీధి పంచాయతీ పరిధిలో జరుగుతున్న జిల్లా స్థాయి అధికార్లు చర్యలు తీసుకోవాడానికి వెనుకంజ వేస్తున్నారంటే భారీ మొత్తంలో డబ్బు చేతులు మారిందని స్పష్టంగా అర్థం అవుతుంది.ఇప్పటికైనా హెచ్చరిక బోర్డుల మాయ చేసి నిర్మాణాలు చేపట్టడానికి సహకరించిన ఆ ఇద్దరు అధికార్లపై ఉన్నత స్థాయి అధికార్లు చర్యలు తీసుకోకొంటారో లేదో వేచిచూడాల్సిందే..?

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

విశాలాంధ్ర-బలిజపేట : మండలంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ నాగమణి జడ్పిటిసి అలజంగి రవికుమార్లు తెలిపారు బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కిరణ్మయి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఫైలేరియా వ్యాధితో బాధపడు తున్న వారి సంఖ్య 241 ఉన్నారని, పెదపెంకి గ్రామంలో సుమారు 200 మంది ఉన్నారని చెప్పారు. బలిజిపేటలో 11, చిలకలపల్లిలో 15, అంపావలి గ్రామంలో మూడు బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నాయని తెలిపారు. మండలం లో లెప్రసీ వ్యాధిగ్రస్తులు 19మంది ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, తహశీల్దార్, వైద్య సిబ్బంది కర్ణ మరియు ఉమా స్టాఫ్ నర్సులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలి

విశాలాంధ్ర-కొమరాడ/బెలగాం : పిల్లల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు కొమరాడ మండలం పరశురాంపురం, చంద్రంపేట గ్రామాలను బుధవారం సందర్శించారు. పరశు రాంపురం వెల్నెస్ కేంద్రంలో నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఉపయోగించిన వ్యాక్సిన్ వయల్స్, వివిఎం స్థితి పరిశీలించారు. సకాలంలో పిల్లలకు టీకాలు వేస్తున్నారా అని టీకా కార్డుల్లో పరిశీలించారు. టీకా వివరాలు యూవిన్, ఆర్సిహెచ్ పోర్టల్స్ లో అదే రోజు నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల బరువు, ఎదుగుదల వివరాల రికార్డులు తనిఖీ చేశారు. తూనిక పరికరంతో పిల్లల బరువును పరిశీలించి రికార్డుల్లో నమోదు చేసిన నివేదికలతో సరిపోయినదీ, లేనిదీ గమనించారు. అంగన్వాడీ పిల్లల హెల్త్ స్క్రీనింగ్ ఏమేరకు పూర్తి చేశారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లల్లో బరువు, పోషకాహారం లోపం గుర్తిస్తే ఎన్ఆర్సి కేంద్రంలో చేర్చాలన్నారు. పుట్టుక, ఎదుగుదల లోపాలు, దృష్టి, వినికిడి, స్పీచ్, ప్రతిభ లోపాలను గుర్తిస్తే డిఈఐసి కేంద్రానికి రిఫర్ చేయాలన్నారు. సీజనల్ గా ప్రబలే శ్వాససంబంధిత రుగ్మతలు, జ్వరం, దగ్గు, లింఫ్ గ్రంధులవాపు, కామెర్ల లక్షణాలు గుర్తిస్తే జాప్యం చేయక సత్వరమే తగు చికిత్స అందేలా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రంలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పిల్లలకు ఆహారం ఇచ్చే ముందు చేతులు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడం ఆవశ్యకమని అన్నారు. వైద్య, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా అప్రమత్తంగా ఉండి వారి ఆరోగ్య మెరుగుకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలో త్రాగు నీటి స్వచ్ఛతా పరీక్షలను చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది లత, ప్రమీల, రామకృష్ణ, అంగన్వాడీ సిబ్బంది సావిత్రి, అనురాధ, ఆశ, సిహెచ్.డబ్ల్యూలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారు

ప్రజలపై పెనుభారం మోపడం సంపద సృష్టి అవుతుందా?
మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : రాష్ట్రంలో పాలన పడకేసిందని కూటమి ప్రభుత్వం అన్నింటా ఘోరంగా విఫలమైందని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ప్రజాసమస్యలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏమి చెడు జరిగినా మాజీ ముఖ్యమంత్రి జగనే కారణమంటూ అనుకూల మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డిని దూషించటానికే కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుచేయకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. పథకాలు అమలుపై ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ అమలు చేయాలంటే సంవత్సరానికి 70 వేలకోట్లు మేర అవసరం పడుతుందన్నారు.ఇతర పథకాల కోసం మరొక 50 వేల కోట్లు అవసరం కాగా ఆమేరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి అప్పు చేసి తప్పు చేశాడని కూటమి నేతలు దూషిస్తున్నారి వాస్తవానికి అప్పుచేసి అయిన పేదలకు సంక్షేమ పథకాలు అందజేశార న్నారు. కూటమి నాయకులు సంపద సృష్టిస్తామని ప్రగల్బాలు పలుకుతున్నా రన్నారు. సంక్షేమ పథకాలు అందజేయకుండా ఎగ్గొట్టడమే సంపద సృష్టా అని ఎద్దేవా చేశారు.విద్యుత్ ఛార్జీలు పెంపు,పేదలపై వివిధ పన్నులు,టోల్ టాక్స్ వసూళ్ళకు పాల్పడి పేదవాడిపై పెనుభారం మోపడం సంపద సృష్టి అవుతుందా అని ప్రశ్నించారు.లక్ష యాభై ఏడువేల మందికి ఫించన్ లు నిలుపుదల చేసి ఆ డబ్బులను సంపద సృష్టిగా చూపుతున్నారా అని ప్రశ్నించారు. ఎస్సీ, బీసీ కులాల వారికి యాభై ఏళ్ళకే ఫించన్ ఇస్తామన్నారని వాళ్లకి ఇవ్వకుండా మిగిల్చిన సొమ్ము సంపద సృష్టి అవుతుందా అని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఉచితవిద్యుత్ గత ప్రభుత్వాలు అందించాయన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో వారికి కూడా వేలాది రూపాయలు విద్యుత్ బిల్లులు వస్తున్నాయన్నారు.గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రం లో 19 లక్షల కుటాంబాలకు 2846 కోట్ల మేరకు ఉచిత విద్యుత్ రాయితీ కల్పించామన్నారు.కాకినాడ పోర్ట్ 1999 లో చంద్రబాబు అధికారంలో ఉండగా ప్రైవేటు పరం చేశారన్నారు.ఇది కూడా జగన్ తప్పిదం అనడం హాస్యాస్పదమన్నారు.గత ప్రభుత్వం లో కుటుంబానికి సంవత్సరానికి 7-8 లక్షల లబ్ధి చేకూరేదన్నారు.ప్రస్తుతం ఒకపైసా కూడా లబ్ధి చేకూరడం లేదన్నారు.గత ప్రభుత్వానికి,ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వల.ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, మండల వైస్ ఎంపిపి రెడ్డి సురేష్,కౌన్సిలర్ గిరిరఘు,నాయకులు హరిబాలాజీ,పిరిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

6వ తేదీ నుండి రెవిన్యూ సందస్సులు

విశాలాంధ్ర-కొమరాడ : రేపటి నుండి రెవిన్యూ సందస్సులు ఈనెల ఆరవ తేదీ నుండి వచ్చేనెల 8వ తేదీ వరకు మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల ప్రకారం మండలంలో అన్ని గ్రామాల్లో రెవెన్యూ సందస్సు నిర్వహిస్తామని ఇంచార్జ్ తాసిల్దార్ శివయ్య తెలిపారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మొత్తం 26 రోజులు పాటు రెవెన్యూ సందస్సులునిర్వహించమని ప్రతి ఒక్క రైతు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని మండలంలో రెండు టీములు ఏర్పాటు చేశామని ప్రతిరోజు ఉదయం పది నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ సచివాలయం లేదా రామ్ మందిరం రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్

విశాలాంధ్ర-హుకుంపేట : ఈనెల 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు నిర్వహించునున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె. జై ప్రకాష్ తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంతో విలేకరుల సమావే శం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలతో బాధపడు తున్న గిరిజనలు సత్వర పరిష్కారం కోసం ఈ సదస్సు ను ఎంతగానో ఉపయో గపడుతుందని అన్నారు. అదే కాక యజమాని మరణించిన తన యజ మాని పేరు మీద ఉన్న పట్టాలు భార్య పేరు మీద నమోదు చేయడా నికి చక్కటి అవకాశ దొరుకుతుం దని తెలిపారు. కుటుంబ సభ్యుల ధృవపత్రాలు మరియు జనన మరణ ధ్రువపత్రాలు జారీ చేయబ డునని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో డిటి సిహెచ్ కృష్ణారావు మరియు వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లిలోని ఏఎస్‌డిఎస్ సంస్థ కార్యాలయ సమావేశ హాలు నందు సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు ఆధ్వర్యంలో బుధవారం చింతూరు డివిజన్‌లోని 26 పంచాయతీలో పనిచేస్తున్న 60 మంది ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి. ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ ప్రారంభించారు. రైతు సాధికార సంస్థ-ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నేచర్ ఫార్మింగ్ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం, లక్ష్యం గురించి ట్రైనర్స్ వివరించారు. ప్రకృతి వ్యవసాయ ముఖ్య ఉద్దేశం రసాయన వ్యవసాయం వలన కలిగే నష్టాలు, దాని ప్రభావం వాతావరణ ఏ విధముగా ఉంటుందన్న విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ ప్రాజెక్ట్ ఎడ్యుకేట్ బి.కొండ, ఎస్ఎఫ్ఏ జ్యోతిర్మయి, ఎం. టి.భీష్మ, తదితరులు పాల్గొన్నారు.

పదమాయవలసలో సమస్యల తిష్ట

విశాలాంధ్ర-బలిజిపేట: మండలంలో పదమాయవలస గ్రామంలో మురికినీటి కాలువలు, గ్రామముచుట్టూ చెత్తాచెదారంతో, బహిర్గమల విసర్జనతో నిండి ఉంటుందని గ్రామప్రజలు చెబుతున్నారు. మురికి నీటి కాలువలు, దోమలు వల్ల ప్రజలు వ్యాధులకు గురవుతారని తెలుపుతున్నారు. ఇటువంటి వాతావరణం వలన చిన్న పెద్ద తేడా లేకుండా వైరల్ ఫీవర్ వచ్చే అవకాశం ఉంటుందని, వాతావరణంలో మార్పులు వలన టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. గ్రామ సర్పంచ్ ప్రజలకు అందుబాటులో లేకపోవడంవలన తాగునీరు, గ్రామ పారిశుధ్యం గూర్చి పట్టించుకోవడం లేదన్నారు. విజయనగరంలో ఉంటూ 3నుండి 4నెలలకు ఒకసారి మొక్కుబడిగా వస్తూ ఉండటం వలన, స్థానికముగా లేకపోవడం వలన ప్రజలకు ఈఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఆరుబయట మల్ల విసర్జన స్వస్తి పలకాలని ప్రభుత్వ అధికారులు మొరపెట్టుకున్న ప్రయోజనం లేదన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణమునకు ప్రభుత్వం ప్రోత్సహించిన గ్రామములో నిర్మాణం జరగలేదన్నారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ స్పందించి పంచాయితీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది గ్రామ పారిశుధ్యం పైన వ్యాధుల పైన ప్రజా ఆరోగ్యం కోసం ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఏజీబీఎస్సీలో సీట్లు సాధించిన పాలిటెక్నిక్ విద్యార్థులు

అగ్రిసెట్‌లో ప్రతిభ కనబరిచిన స్టీఫెన్ రాజ్ సహా నలుగురు యువతులు

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయం అగ్రికల్చర్ ఆర్గానిక్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు అగ్రిసెట్ లో ప్రతిభ కనబరిచారు. పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ పొందుతున్న 16 మంది అగ్రిసెట్ పరీక్షకు హాజరు కాగా వారిలో ఐదుగురు అగ్రిసెట్ లో వివిధ ర్యాంక్ లతో ప్రతిభ కనబరిచారని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్థానిక ఆర్గానిక్ పాలిటెక్నిక్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో అగ్రికల్చర్ డిప్లమో పూర్తిచేసిన స్థానిక యువకుడు గుర్రం స్టీఫెన్ రాజ్ సహా మరో నలుగురు యువతులు అగ్రిసెట్ లో ప్రతిభ కనబరిచి ఏజీబీఎస్సీలో సీట్లు సాధించారన్నారు. వీరిలో అల్లూరి జిల్లాకు చెందిన ముగ్గురు, పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ఒకరు, విజయనగరం జిల్లాకు చెందిన ఒకరు ఉన్నారు అన్నారు. అల్లూరి జిల్లాకు సంబంధించి చింతపల్లి మండలానికి చెందిన గుర్రం స్టీఫెన్ రాజ్ కు 11వ ర్యాంకు, గెడ్డం ఉమాలక్ష్మి ఎనిమిదవ ర్యాంకు, కంబిడి ప్రవల్లిక 27వ ర్యాంకు సాధించారన్నారు, పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన చుక్కల కీర్తి ఏడవ ర్యాంక్, విజయనగరం జిల్లాకు చెందిన మెరుగుల స్రవంతి రెండవ ర్యాంకు సాధించి ఏజీబీఎస్సీలో స్థానాలు సంపాదించారన్నారు. వీరిలో స్టీఫెన్ రాజ్ నెల్లూరు జిల్లా ఉదయగిరి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలోనూ, ఇరువురు యువతులు నైరా కళాశాలలో, మరో ఇద్దరు యువకులు బాపట్ల కళాశాలలోనూ ప్రభుత్వ సీట్లు సాధించారని, ఇది తమ విశ్వవిద్యాలయానికి, పాలిటెక్నిక్ కళాశాలకు ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

కొత్తాడలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గంగవరం : మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కోపరేటివ్ సొసైటీ,సివిల్ సప్లై డిపార్ట్మెంట్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో బుధవారం కొత్తదా రైతు సేవా కేంద్రం పరిధిలో ప్రాజెక్టు వ్యవసాయ అధికారి ఎల్. రాంబాబు, అడ్డతీగల ఏడిఏ సావిత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రాఫ్ చేయించుకున్న రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. మొల్లేరు సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టే ధాన్యం కొనుగోలును కనీసమద్దతు ధరను క్వింటాలుకు-2300 సాధారణరకం, (ఏ) గ్రేడు 2320 గాను, నాణ్యతా ప్రమాణాలు, తేమశాతం 17 గూర్చి రైతుల్లో అవగాహనా పరచాలన్నారు. ముఖ్యంగా ఈ పంట నమోదు చేసుకొన్న రైతులనుండీ మాత్రమే ధాన్యంకొనుగోలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.మండలంలో 3 రైతు సేవా కేంద్రాల్లో అనగా కొత్తాడా,బయనపల్లి,జడేరు గ్రామాల్లో కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి-విశ్వనాథ్, మొల్లేరు పిఎసిఎస్ సీఈవో జయరాజ్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు రెహనా సుల్తానా, కే గ్రేసు, పి.మనోహర్, కే.వీర్రాజు, కే.అనిల్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

జీ.కే వీధి తహసిల్దార్ టి.రామకృష్ణ

విశాలాంధ్ర-జీకే వీది: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో భూ వివాదా సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరిస్తామని తహశీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు,గ్రామ సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 135 రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించామని అన్నారు. రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యల పరిష్కారానికి అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారం చేపడుతామన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ కోసం గ్రామ రెవెన్యూ అధికారులకు,గ్రామ సర్వేయర్లకు దిశా నిర్దేశం చేసామన్నారు. ఆర్వోఆర్, అడంగల్, 1బి, ప్రభుత్వ భూముల రిజిస్టర్ లాంటి సమాచారాన్ని సదస్సుకు ముందే సిద్ధం చేసుకోవాలని సూచించారు. 33 రోజుల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా భూ వివాదాల పరిష్కారం చేపడుతామన్నారు.ఈ మేరకు రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకటించామని తెలిపారు. మండలంలో మొదటగా దేవరాపల్లి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సు ప్రారంభించి భూ వివాదాల పరిష్కారానికి శ్రీకారం చుడతామని తహశీల్దార్ చెప్పారు.రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు స్వీకరించి రసీదులు ఇచ్చి వెంటనే భూ వివాదాల పరిష్కారాలు కొలిక్కి వచ్చేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ దుమ్మతి సత్యనారాయణ,ఆర్ ఐ మహదేవ్,మండల సర్వేయర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండలాధికారులతో సమన్వయంపై తెదేపా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి విమర్శలు తగవు

జీ.కే వీధి మండల కార్యదర్శి పోత్తూరు కొండలరావు

విశాలాంధ్ర-జీకే విధి : మండల కేంద్రంలో కళ్యాణ మండపం వద్ద గత శనివారం జరిగిన మండల కూటమి నాయకులు, అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి అధికారులతో రివ్యూ పెట్టడం పై అర్హత లేదని విమర్శించడం సరికాదని టిడిపి మండల కార్యదర్శి పోత్తూరు కొండలరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల ప్రకారం బూత్ లెవెల్ నుండి నియోజకవర్గ ఇన్చార్జిల వరకు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై కూటమి నాయకులతో అధికారులు కలుపుకొని పనిచేయాలని కూటమి ప్రభుత్వ ఆదేశాలు ప్రకారమే నిర్వహించారని, ఇదివరకు ఇదే సందర్భం మండల వారీగా ఉన్నటువంటి అధికారులు కూటమి నాయకులతో సమన్వయం ద్వారా ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా చేయాలని కూటమి నాయకులకు అధికారులకు చెప్పినటువంటి సందర్భాలు ఉన్నాయన్నారు. ఇలాంటి సందర్భాల్లో గిడ్డి ఈశ్వరిపై విమర్శించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. మన గిరిజన ప్రజలు గిరిజన సమస్యలపై అసెంబ్లీలో గోదు వినిపిస్తారని ఓట్లు వేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులు అసెంబ్లీకి వెళ్లకుండా ఏం చేస్తున్నారనీ ప్రశ్నించక, గిడ్డి ఈశ్వరి పై విమర్శలు చేయడం సరి కాదనీ ఆయన తెలిపారు.

డిసెంబర్ 6వ తేదీ నుండి రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర-పాచిపెంట : ఈనెల 6వ తేదీ నుండి జనవరి వరకు మండలంలోని ప్రతి గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మండల తాసిల్దార్ డి రవి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల నిర్వహణ కొరకు రెండు టీములుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఆరవ తేదీ శుక్రవారం కర్రివలస పంచాయతిలో కర్రివలస మరియు గైరంపేట, 7వ తేదీన పద్మాపురం, కొంతాం బడే వలస, 9వ తేదీన మోసూరు, గరేళ్ల వలస, 10వ తేదీన తాడూరు, కొండ తాడూరు, 11వ తేదీన పూడి, సారాయి వలస, 12వ తేదీన నంద, పాచిపెంట, 13వ తేదీన కేరంగి, కొండమోసూరు, 14వ తేదీన సతాభి, తంగ్లామ్, చిట్టిపురం, 16వ తేదీన చిత్తిలభ, మోదుగ, 17వ తేదీన ఆదారిపాడు, పర్తాపురం, ఆజూరు, కుంభీ వలస, కంకణపల్లి, 18వ తేదీన పనుకువలస, విశ్వనాథపురం, 19వ తేదీన చెరుకుపల్లి, పికోనవలస, 20వ తేదీన బొబ్బిలి వలస, గార్ల వలస, కూనాం బంధవలస, 21వ తేదీన మిర్తి వలస, తోటవలస, 23వ తేదీన ములక్కాయ వలస, మల్లప్ప రాజ పేట, కొత్తవలస, 24వ తేదీన పెద్దవలస, ఆలూరు, 26వ తేదీన కోటికి పెంట, కేసలీ, 27వ తేదీన మాతుమూరు, గురువు నాయుడుపేట, 28వ తేదీన పాంచాలి, కుడుమూరు, 30వ తేదీన గొట్టూరు, బొర్రమామిడి, వేటగాని వలస గ్రామాలకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులకు తాసిల్దార్ టీం మరియు డిప్యూటీ తాసిల్దార్ టీములు హాజరవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల రెవిన్యూ శాఖ సిబ్బంది పాల్గొనాలని సూచించారు.

రెవిన్యూ సదస్సులకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : ఈనెల 6నుండి 8వరకు రెవిన్యూ సదస్సులకు సిద్ధం కావాలని, అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ .శ్యామ్‌ప్రసాద్ అన్నారు. బుధవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ సదస్సులు 33 రోజుల పాటు జరుగుతుందని అన్నారు. గ్రామసభ బృందంలో తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సంబంధిత గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్, దేవాదాయ శాఖ మరియు వక్ఫ్ బోర్డు ప్రతినిధి (అవసరమైన చోట), రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి, అటవీ శాఖ ప్రతినిధి (అవసరమైన చోట) ఉంటారని వివరించారు. రెవిన్యూ సదస్సులపై తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది ఎస్సీ, ఎస్టీ నివాసాలతో సహా రెవెన్యూ గ్రామాల్లో తిరిగి గ్రామ సభలు నిర్వహించి కార్యక్రమ లక్ష్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ సభలలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వాటికి వెంటనే రసీదుని జారీ చేయాలని చెప్పారు. ఆన్‌లైన్ మాడ్యూల్‌లో అన్ని ఫిర్యాదులను నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. క్షేత్ర సందర్శనతో సహా ప్రతి ఫిర్యాదును సమగ్ర విచారణను నిర్వహించి, ఫిర్యాదులను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. తహశీల్దార్ నేతృత్వంలోని బృందం విచారణకు వెళ్లే షెడ్యూలు ముందుగా తెలియజేయాలని ఆయన అన్నారు. గ్రామంలో రీ-సర్వే చేసి ఉంటే, కొత్తగా తయారు చేసిన ఆర్ఓఆర్‌ను గ్రామంలో చదివి, అభ్యంతరాలు ఏవైనా ఉంటే పరిశీలించాలని ఆయన పేర్కొన్నారు. కోర్టు కేసులను, ముఖ్యంగా హైకోర్టు కేసులను గుర్తించ దానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, వ్యాజ్యం ఉన్న ప్రజానీకం తమ సమస్యలను తహసీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారికి పరిష్కారానికి అభ్యర్థించవచ్చని ఆయన అన్నారు. తహసీల్దార్ లు పిర్యాదుదారులు దాఖలు చేసిన అఫిడవిట్ కాపీని తీసుకోవాలని ఆయన సూచించారు. వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి బృందం తగిన సూచనలు సలహాలు అందించవచ్చని ఆయన చెప్పారు. సరిహద్దు వివాదాలు ఉంటే, మండల సర్వేయర్‌ను నియమించి భూమిని సర్వే చేయడం ద్వారా పరిష్కరించవచ్చని ఆయన సూచించారు. ఫిర్యాదుల పరిష్కార స్థితిని రాష్ట్ర స్థాయిలో ఆన్‌లైన్‌లో పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామసభ సమయంలో పిటిషన్లను నమోదు చేయడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి కంప్యూటర్ లో నమోదు చేయాలని ఆయన చెప్పారు. రెవెన్యూ సదస్సులలో పరిష్కరించిన సమస్యలు వలన సంబంధిత వ్యక్తుల మనోవేదన తగ్గుతుందని ఆయన అన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో అన్ని గ్రామసభలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల సమయంలో కనీసం 2 రోజుల ముందుగా గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేయాలని ఆయన సూచించారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే తేదీ, ప్రదేశాన్ని చాటింపు ద్వారా గ్రామస్తులకు తెలియజేయాలని, గ్రామ పంచాయతీ కార్యాలయం, పాఠశాల, గ్రామ సంస్థ కార్యాలయం (ఐకెపి), ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదలైన ముఖ్యమైన ప్రదేశాలలోను సమాచారం ప్రదర్శించాలని ఆయన చెప్పారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకర్లు అందరికీ సదస్సుల షెడ్యూల్ ఇవ్వాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల సమయంలో గ్రామాల్లో ప్రదర్శించడానికి వివిధ నిర్ణీత రంగులలో చిత్రీకరించిన ప్రభుత్వ భూములతో అన్ని గ్రామ మ్యాప్ కాపీలను సిద్ధం చేయాలని ఆయన చెప్పారు. గత రెవెన్యూ సదస్సులో స్వీకరించిన అర్జీలు, విజ్ఞప్తుల వివరాలను, వాటిపై తీసుకున్న చర్యలను ప్రజలకు చర్యలు తీసుకున్న నివేదిక అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. రెవెన్యూ సదస్సులు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి రెవెన్యూ గ్రామంలో నిర్దేశిత స్థలంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈనెల 10న మండల సర్వసభ్య సమావేశం : ఎంపీడీవో

విశాలాంధ్ర-కొయ్యూరు : ఈనెల 10న కొయ్యూరు మండలం సర్వసభ్య సమావేశం మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో మండల అధ్యక్షులు బడుగు రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ఎస్ కె వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మండల సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి వార నూకరాజు ఎంపీటీసీలు సర్పంచులు విధిగా హాజరు కావాలని ఆయన అన్నారు అదేవిధంగా మండలంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పూర్తి నివేదికలతో హాజరు అవ్వాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన వీరేష్‌దేవ్

విశాలాంధ్ర-కురుపాం : వ్యవసాయ శాఖ మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడుని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్రదేవ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కురుపాం నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి చర్చించారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులు అయ్యినందుకు అభినందనలు తెలుపుతూ జిల్లా పర్యటనకి రావాలని కోరారు.

అగ్నిపత్‌పై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం : ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో యువతకు అగ్నిపత్‌లో ఉద్యోగాల కోసం అవగాహన సదస్సులను కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా నోడల్ అధికారి మంజులవీణ తెలిపారు.పదవ తరగతి పాసై 16 సంవత్సరాల నుండి 21 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన యువతీ యువకులు ఈసదస్సుకు హాజరు కావచ్చని ఆయన తెలిపారు. ఈనెల 6న సీతంపేటలో గల ఐటీడీఏ ఆడిటోరియం నందు, 7న పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల ఆడిటోరియంలో, 8న ప్రభుత్వ జూనియర్ కళాశాల సాలూరు నందు యువతకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈసదస్సును పార్వతీపురం మన్యం జిల్లాలోగల అన్ని ఐటిఐ, పాలిటెక్నికల్, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల యువత సద్వినియోగం చేసుకోవాలనిఆమె కోరారు.

సీతానగరంలో టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని

పెదభోగిలి మేజర్ పంచాయతీలోగల సీతానగరం మెట్టువీధిలోను, సాలావారి వీధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను బుదవారం నిర్వహించారు. ఎంఎల్ఏ ఆదేశాలతోపాటు మండల నాయకులు సూచనలతో సభ్యత్వాన్ని చేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ పెద్దలు సాల హరిగోపాలరావు, మాజీ సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు, పంచాయతీ సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ గరికయ్య, ఉప సర్పంచ్ కంకణాలపల్లి అరవింద్ కుమార్, ఇజ్జాడ రాంబాబు, సబ్బాన శ్రీనివాసరావు, సతీష్, హరి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో... మండలంలో పలు గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు చురుగ్గా కొనసాగుతుందని మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శిలు బోను దేవిచంద్రమౌళి, గోరజాన దేవిచంద్రమౌళిలు చెప్పారు.

మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కలిసిన రైతు కూలీ సంఘం నాయకులు

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ 1981లో పార్వతిపురం ఐటీడీఏ పరిధిలో 170 గ్రామాలు సీతంపేట ఐటిడిఏ పరిధిలో 241 గ్రామాలను గుర్తించి వాటిని షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించాలని పార్లమెంట్ స్థాయి కమిటీ నివేదిక సమర్పించిన ఇప్పటివరకు వాటిని షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించలేదని అన్నారు. ఈ 43 సంవత్సరాల లో అనేకసార్లు గిరిజనులు పోరాటాలు చేసిన ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అన్నారు. నాన్ షెడ్యూల్ గ్రామాల్లో ఉన్న గిరిజనులు తమ హక్కులు కోల్పోతున్నారని 1/70 చట్టం, పీసా చట్టం వంటివి అమలు కాక తమ భూములను కోల్పోతున్నారని అన్నారు. అంతేకాక ఐటీడీఏ నిధులు అందక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నారని అన్నారు ఇకనైనా ఆ గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించాలని కోరారు. అలాగే జీవో నెంబర్ 3ను రద్దు చేయడం వలన చదువుకున్న గిరిజనులు ఉపాధిని కోల్పోతున్నారని దాన్ని వెంటనే పునరుద్ధరించాలని అన్నారు.

సాలూరు, ముక్కువ మండలాల్లో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను పెత్తందారులు లీజుల పేరుతో వందల ఎకరాలను ఆక్రమించుకుంటున్నారని ఇలా ఆక్రమించిన భూములను కనుగొని తిరిగి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అలాగే మార్కొండపుట్టి పంచాయతీ, శంబర పంచాయతీలలో దళితులకు, పేదలకు ఇచ్చిన డిపట్టా భూములకు మళ్లీ రెవెన్యూ యంత్రాంగం తప్పుడు పట్టాలను సృష్టించి వేరొకరికి అవే భూపట్టాలను ఇచ్చి గొడవలు సృష్టిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భూ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

దుగ్గేరులో ఎంతోకాలంగా పిహెచ్‌సిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, కానీ దాన్ని ఏప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అన్నారు. దుగ్గేరులో పిహెచ్‌ఏర్పాటు చేసినట్లయితే దాదాపుగా 30 గిరిజన గ్రామాలకు వైద్య సదుపాయాలు అందుతాయని అన్నారు. దుగ్గేర్‌లో వైద్య సదుపాయాలు లేక ఆర్ఎంపి డాక్టర్ల వద్దకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని వాళు సరిగ్గా వైద్యం చేయకపోగా అధిక ఫీజులతో దోపిడీ చేస్తున్నారని అన్నారు. వెంటనే పీహెచ్‌ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాల, ఉపాధ్యక్షులు పీడిక అసిరి, మర్రి చెంచు వివిధ గ్రామాల నుంచి గిరిజనులు పాల్గొన్నారు.

మెయిన్‌రోడ్డు విస్తరణపై ప్రజా సంఘాల ఆరోపణలు మండల టీడీపీ ఖండన

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ ఛాంబర్ వద్ద జి.మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాడేరు పట్టణంలోని మెయిన్ రోడ్డు విస్తరణ కోసం ప్రజాసంఘాల నాయకులు చేస్తున్న ఆరోపణలను మండల తెలుగుదేశం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇందులో పాల్గొన్న నాయకులు ముక్తకంఠంగా మాట్లాడుతూ ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారు రోడ్డు విస్తరణ కోసం కాకుండా పాడేరు తెలుగుదేశం పార్టీనియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి గారి మీద వ్యక్తిగత విమర్శ చేయటం ఎంతవరకు సమంజసం అని వారు తెలిపారు. అలాగే మీరు రాజకీయాలే చేయాలంటే ఏదో ఒక పార్టీకి జాయిన్ అయ్యి రాజకీయ విమర్శలు చేయండి అంతేకానీ వ్యక్తిగతంగా మాట్లాడుతూ, విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి అగౌరపరచటం మంచిది కాదని, అలాగే మొదట ఆమె ఒక గిరిజన ఆడ బిడ్డ అని మర్చిపోయారా! రాజకీయంగా ఎన్నో ఏళ్ళు ప్రజలకు సేవ చేసిన కుటుంబం అంతేకాకుండా మన గిరిజన ప్రాంతాల్లోని బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా కావచ్చు, ఎర్రవరం హైడ్రో పవర్ రద్దు కోసం కావచ్చు, జి.మాడుగుల మండలం పెదలోచలి నల్లరాయి క్వారీ వారి అనుమతులు రద్దు కోసం కావచ్చు, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం కావచ్చు, వివిధ ఉద్యోగ సంఘాల న్యాయ సమ్మతమైన డిమాండ్ల కోసం కావచ్చు, గిరిజనులకు 50 సంవత్సరాలుకే పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ కోసం కావచ్చు ,అలా ఎన్నో సమస్యలపై పోరాటాలు చేశారని తెలిపారు. అయితే ఇప్పుడు ఆరోపణలు చేస్తున్న పాడేరు ఎన్‌హెచ్-516ఈ రోడ్డు ఏ ప్రభుత్వ హయాంలో దానికి అప్రూవల్ మరియు కొలతలు జరిగింది? అప్పుడు ఎందుకు ఈ సంఘాల నోరు మెదపలేదు? వైసీపీ ప్రభుత్వం అంటే భయమా లేక ఏమైనా వేరే కారణమా! అప్పుడు కూడా మనకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు ఉన్నాయి కదా! మా కూటమి ప్రభుత్వాం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం. పాడేరు పట్టణ సుందరీకరణలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు వెడల్పు కార్యక్రమం త్రీ కారిడార్"ద్వారా తప్పక జరుగుతుంది. దీనికి కూటమి ప్రభుత్వం 50 కోట్లు మంజూరు చేసి ఉన్నదని దీన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా అభివృద్ధి విషయంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా జరిపి తీరుతామని మాకు గిరిజన ప్రాంత అభివృద్ధి ఎజెండా తప్పితే వ్యక్తిగత విమర్శల ఎజెండా మాకులేదని ,ఏ పార్టీ వారైనా, ఎవరైనా కష్టాల్లో ఉంటే ఆదుకోవడానికి ముందు ఉంటామని ఇకనైనా వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధికి కావలసిన సలహాలు ఇవ్వాలని దానిని మేము స్వీకరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిముదు కళ్యాణం, మాజీ ఎంపిటిసి, వంతల కృష్ణమూర్తి నాయుడు, మాజీ సర్పంచ్ గే గెమ్మెలి కొండబాబు, మాజీ ఎంపీటీసీ కె.రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ రీమల కొండబాబు, కె.సత్యనారాయణ, జి.ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 9న జేపీసీ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర-సీతంపేట : మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 9వ తేదీన స్థానిక హై స్కూల్ క్రీడమైదానం నుండి ఐటిడిఏ అడవితల్లి విగ్రహం వరకు గురుకుల కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుత ర్యాలీ చేపట్టడం జరుగుతుందని జేఏసీ నాయకులు బిడ్డిక. శ్రీనివాసరావు మరియు బిడ్డిక. ఉమామహేశ్వరరావు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ శాంతి యుత ర్యాలీ కార్యక్రమానికి నిరుద్యోగ సంఘాలు, గిరిజన సంఘ నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, మరియు రాజకీయ నాయకులు పాల్గొని మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు.

ఆథార్ పరీక్ష ఉత్తీర్ణత పొందిన ఆపరేటర్ కావలెను

విశాలాంధ్ర-జి.మాడుగుల : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు రంపచోడవరం డివిజన్ మండలాలలో చిల్డ్రన్ ఆధార్ నమోదు చేయడానికి 2023-2024 సంవత్సరంలో ఎన్ఎస్ఈటీ ఆథార్ పరీక్ష ఉత్తీర్ణత పొందిన ఆపరేటర్ కావాలని కోఆర్డినేటర్ మూర్తి, శ్రీను అన్నారు. ఆసక్తి కలవారు ఈ నెంబరుకు 9494691510, 6281692319 సంప్రదించాలని వారు కోరారు.

అడారిపాడులో రేషన్ డిపో ఏర్పాటు చేయాలి

తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-పాచిపెంట : మోదుగ పంచాయతీ పరిధిలో గల అడారిపాడు గిరిజన గ్రామంలో జి సి సి రేషన్ డిపో వెంటనే ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ మజ్జి సింహాచలం, 12 గ్రామాలు గిరిజనులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బుధవారం నాడు వారంతా కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తాసిల్దారు డి రవికి వారి డిమాండ్లతో కూడుకున్న మెమోరాండం అందించారు. కొండలపై నుంచి మైదాన ప్రాంతాలకు నడిచి నిత్యవసర సరుకులు తీసుకురాలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.జిసిసి డిపో ద్వారా బియ్యం ,పంచదార కందిపప్పు తదితర నిత్య అవసర సరుకులు అడారిపాడులో రేషన్ డిపో ఏర్పాటు చేసి ప్రజలకు అందించాలని కోరుతున్నారు. గల్లపాడు, పర్తపురం,అడారిపాడు,మెట్టవలస,లోవ, బంగారు గుడ్డి, పాయకపాడు,కాట్రగుడ్డి, గాజులు గుడ్డి,బచ్చం పాడు, ఇప్పలగుడ్డి,ఇప్ప పాడు తదితర గిరిజన గ్రామాల ప్రజలు రేషన్ డిపోకి కోసుల దూరం నడిచి వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. 12 గ్రామాలకు దూరంలో ఉన్న మడవలస రేషన్ డిపో నుంచి సరుకులు తెచ్చుకొని ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం స్పందించి అడారిపాడు గ్రామంలో డిపో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ఐటీడీఏ పీవో,జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి గిరిజన సమస్యలు పరిష్కరించాలని ఆయా గ్రామాలకు చెందిన గెమ్మిల బాబురావు,నాగేశ్వరావు, గెమ్మిల అప్పారావు సీతయ్య, కన్నారావు, రాంబాబు తదితరులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వెదురు బొంగులతో మెరుగైన ఉపాధికి సన్నాహాలు

విశాలాంధ్ర-కూనవరం : చింతూరు ఐటీడీఏ పీ ఓ అపూర్వ భరత్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ టీం అమరావతి వారు కూనవరం మండలంలోని టేకులొద్ది గ్రామంలో వెదురు బొంగుతో వివిధ రకాల వస్తువుల తయారీకి సంబంధించి అక్కడి గిరిజనులతో సమావేశం అయినారు. ఈ సమావేశంలో త్వరలోనే గిరిజనులకు నాణ్యమైన వెదురు బొంగులతో తయారయ్యే వివిధ వస్తువుల తయారీ శిక్షణ కేంద్రాన్ని త్వరలో చింతూరు డివిజన్ పరిధిలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తామన్నారు. అన్నిరకాల యంత్రాలతో చింతూరు డివిజన్‌లో స్థాపించి గిరిజనులకు శిక్షణ కార్యక్రమానికి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. తర్వాత చింతూరు సంత నందు గిరిజనులు తయారు చేసిన వెదురు బొంగు వస్తువులను అమరావతి టీం వారు, ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు పరిశిలించిన్నారు. ఈకార్యక్రమంలో అమరావతి టీం, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐటిడిఏ చింతూరు పాల్గొన్నారు.

రహదారి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-పాలకొండ : మండల పరిధిలో జాతీయ ఉపాది హామీ నిధులతో తంపాటపల్లి గ్రామానికి తారు రోడ్డు కొరకు శంకుస్థాపన చేసిన పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా నియోజకవర్గం అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే జయకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకొండ మండల, వీరఘట్టం మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు, అధికారులు పాల్గున్నారు.